క్లుప్తంగా

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

గంగవరం: మండలంలో ఖాళీగా ఉన్న 10 గ్రామ వలంటీర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. గంగవరం-1(జనరల్), తాళ్ల పల్లె-1 (జనరల్), గుండుగల్లు-1(జనరల్), మేలుమాయి-1(బీసీ మహిళ), జీడిమాకులపల్లె-1(జనరల్), మామడుగు-1(జనరల్ మహిళ), పసుపత్తూరు-1(ఎస్సీ), పత్తికొండ-1 (బీసీ), కీలపల్లె-2(బీసీ) పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసి, 18- 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు.వివరాలకు ఆయా సచివాలయాల్లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఆర్థికసాయం

కుప్పంరూరల్: పేద యువకుడికి లక్ష్మీపురం వైఎస్సార్ సీపీ నాయకుడు మణి ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన ప్రభాకర్‌కు ఆదివారం వివాహం జరగనుంది. ఆయనకు మణి రూ.20వేలు సాయం చేశారు. శనివారం ప్రభాకర్ అన్న శేఖర్‌కు నగదును అందజేశారు.

వైభవంగా రథోత్సవం



సోమల: మండల కేంద్రంలోని శ్రీస్వయంభేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. శివపార్వతులు రథంపై కొలువుదీరగా, భక్తులు రథాన్ని లాగి ఆనందపరవశులయ్యారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు.

నేత్రపర్వం..సీతారామ కల్యాణం



పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న పోకల అశోక్‌కుమార్

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అయ్యావాండ్లపల్లెలో శనివారం రాత్రి శ్రీసీతారామ కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. టీటీడీ పాలక మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మాజీ సైనికోద్యోగి మస్తాన్ మృతి



మస్తాన్ వలీ(ఫైల్)

పుంగనూరు: పట్టణంలోని ఉబేదుల్లా కాంపౌండులో నివాసం ఉంటున్న మాజీ సైనికుడు మస్తాన్ వల్లి(54) గుండెపోటుతో శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. కాగా రంజాన్ ప్రార్థనలను ముగించుకుని ఇంటికి వచ్చిన మస్తాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. మస్తాన్ మృతికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. మాజీ సైనికోద్యోగుల సంఘం నాయకులు కృష్ణప్ప, శ్రీనివాసులు, విజయ్, స్నేహితులు, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ మాధవరాజు, రాయలజగదీష్‌కుమార్, అయూబ్, ప్రకాష్, నరేంద్రరాజు, వెంకటాచలపతి, ఫణిభాస్కర్, వెంకటేష్, తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

జగనన్న కాలనీలో బోరు

రొంపిచెర్ల: మండలంలోని చెంచెంరెడ్డిగారిపల్లె పంచా యతీ జగనన్న కాలనీలో శనివారం సర్పంచ్ సుధారాణి ఆధ్వర్యంలో తాగునీటి బోరు వేశారు. సర్పంచ్ మాట్లాడుతూ బోరులో రెండు ఇంచీల నీరు పడిందని తెలిపారు. సీసీ రోడ్లు, కాలువల పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో అధికారులు పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

సంతాపం

సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చెంగల్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి శనివారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వార్షిక డివిడెండ్ పంపిణీ

బైరెడ్డిపల్లె: పలమనేరు బాలాజీ కోఆపరేటివ్ సూపర్‌బజార్‌లో సభ్యులుగా ఉన్న బైరెడ్డిపల్లె మండల వాసులకు శనివారం 5 గ్రాములు విలువ చేసే వెండినాణాలను అందజేశారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ వార్షిక డివిడెండ్ కింద వెండి నాణేలు పంపిణీ చేశామన్నారు.

పుంగనూరు: ఈద్గాకు ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు



సదుం: ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు



వి.కోట: ఈద్గాలో ప్రార్థనలు



కరుణ, దాతృత్వానికి ప్రతీక రంజాన్



పుంగనూరు నూతన ఈద్గాలో ప్రార్థనలు



పలమనేరు ఈద్గాలో ప్రార్థనలు



సోమలలో ముస్లింల ర్యాలీ



కల్లూరు ఈద్గా వద్ద



రామకుప్పంలో ముస్లింల ర్యాలీ

పుంగనూరు: కరుణ, దాతృత్వం, నియమనిష్ఠకు రంజాన్ ప్రతీక అని ముస్లిం మతపెద్దలు పేర్కొన్నారు. పేర్కొన్నారు. 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలు విరమించి శనివారం రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుంగనూరు, మండలంలోని మసీదుల్లోను, ఈద్గాల వద్ద నమాజ్‌లు నిర్వహించారు. నూతన దుస్తులు ధరించి ర్యాలీగా అల్లాహో..అక్బర్ అంటు మత పెద్దలు, ముతవల్లిలతో కలసి ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈద్గాల వద్ద స్థలం చాలకపోవడంతో రహదారులపై కుర్చొని నమాజ్‌లు చేశారు. అలాగే శ్మశాన వాటికలకు వెళ్లి పెద్దల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఎన్ఎస్‌పేట ఈద్గా వద్ద, ఎం ఎం.మహమ్మదాలి ఈద్గా వద్ద, రాంపల్లె వద్ద, కుమ్మరవీధి వద్ద జరిగిన ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఖురాన్ పఠనం చేసి నమాజ్ చేశారు. మహిళలు ఇళ్లలో ప్రార్థనలు జరిపారు. ఇండ్ల వద్ద పేదలకు నగదు, దుస్తులు, అన్నదానాలు నిర్వహించారు. హిందూ, ముస్లింలు శుభాకాంక్షలు తెలుపుకుంటు విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము మైనారిటీ సెల్ రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జ్ ఫకృద్దిన్‌షరీఫ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎంఎస్.సలీం, సున్ని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఇనాయతుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు జరిగాయి. సీఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పలమనేరులో..

పలమనేరు: పట్టణంలోని జెండామఠం, తాలూకా కచ్చేరి వీధి, మసీదు వీధి, కంసల వీధి, జిలాని సర్కిల్, గంటావూరు కాలనీ, బొమ్మిదొడ్డి ఈద్గా, నాగమంగళం, ఎద్దులసంతవీధిలోని మర్కస్ కాంప్లెస్ ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మత పెద్దలు రంజాన్ ఆవశ్యకతను వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, మురళీకృష్ణ దంపతులు ముస్లిం కౌన్సిలర్ల ఇంటి వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దపంజాణిలో

పెద్దపంజాణి: మండలంలో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈద్గాలలో ప్రా ర్థనలు చేశారు. ముస్లింలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

వి.కోటలో:

వి.కోట : మండలంలో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: శాంతిపురం, రాళ్లబూదుగూరు, కేపీ మిట్ట, సోగడబళ్ల, ఎంకేపురం, నంజంపేట, దుంకుమాకనపల్లె, వెంకటేపల్లె మసీదులుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈద్గాల్లో మతపెద్దలు అల్లా దీవెనలు, మహ్మద్ ప్రవక్త బోధనలు వినిపించారు. ముస్లిలు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు, పులిచెర్ల, కొత్తపేట, కొమ్మిరెడ్డిగారిపల్లె ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీదలకు దానధర్మాలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: కొడతనపల్లె, కుప్పిగానిపల్లె, గుండ్లసాగరం, మిట్టూరు, గుడుపల్లె కాలనీ ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపు కొన్నారు. ఖురాన్ పఠనం చేశారు. దానధర్మాలు చేశారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండల కేంద్రంలోని జామియా, మదీనా మసీదుల్లో ప్రార్థనల అనంతరం ముస్లింలు పురవీధుల్లో తక్బీర్ చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. బల్ల, గెర్నిపల్లి, కెంచనబళ్ల గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. రామకుప్పం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం పూర్వీకుల కోసం శ్మశానంలో ప్రార్థనలు చేశారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె : మండలంలోని మసీదుల్లో ఉదయం ముస్లిలు ప్రత్యేక ప్రార్థనలు చేట్టారు. అనంతరం ఈద్గా మైదానం వరకు ర్యాలీ నిర్వహించి ప్రార్థనలు జరిపారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: చౌడేపల్లె, దాదేపల్లె, ఓదులపేట, కోటూ రు, ఖాన్‌సాబ్‌మిట్ట,పెద్దూరు, కాగతి, లద్దిగం, ఏ.కొత్తకోట, అంకతోటపల్లె ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రా ర్థనలు నిర్వహించారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో మత గురువులు మాట్లాడుతూ రంజాన్ పండుగ మనిషికి క్రమశిక్షణ నేర్పుతుందన్నారు. ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధిస్తుంద న్నారు. ఈద్గాలో ప్రార్థనలు చేశారు.

సదుంలో..

సదుం: సదుం, జాండ్రపేట, చెరుకువారిపల్లె, బూరగమంద, పాలమంద, ఊటుపల్లె, చింతపర్తివారిపల్లె గ్రామాల్లో పండుగ సందడి నెలకుంది. మండల కేంద్రంలోని మదీన, జామియా, ఇఖ్లాస్ మసీదుల నుంచి ముస్లిం సోదరులు ఊరేగింపుగా ఈద్గా మైదానానికి చేరుకున్నారు. అక్కడ సామూహిటాక ప్రార్థనలు చేశారు. పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దయా, క్షమ, దాన గుణాలతోనే అల్లాహ్ చేరువ కాగలమని మతపెద్దలు సూచించారు.

సోమలలో

సోమల: సోమల, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లె, నవాబుపేట, కందూరు, వంగసానివారిపల్లె మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దానధర్మాలు నిర్వహించారు.



పెద్దపంజాణి : ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు



రొంపిచెర్ల ఈద్గాలో..



చౌడేపల్లె : కోటూరులో ఈద్గాలో ప్రార్థనలు



గుడుపల్లె : కొడతనపల్లె ఈద్గా వద్ద..

దళిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం



దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఎంపీ రెడ్డెప్ప, అలీమ్‌బాషా

పుంగనూరు: మున్సిపల్ పరిధి మంగళంకాలనీకి చెందిన దళితుడు శ్రీనాథ్ కుటుంబానికి రూ.5 లక్షల పరిహారాన్ని ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మంజూరు చేయించారని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అలీమ్‌బాషా, జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకెఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుడు శ్రీనాథ్ తల్లి గిరిజమ్మ, తండ్రి గంగులప్పకు ఎంపీ రెడ్డెప్ప రూ. 5లక్షల చెక్కును అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబం అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. శ్రీనాథ్ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఎంపీ మిథున్‌రెడ్డి కలెక్టర్‌తో మాట్లాడి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సీఐ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ మోహన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్, రాజేష్, దళిత నేతలు అశోక్, రాజు పాల్గొన్నారు.

ఎకరాకు 35 బస్తాల ధాన్యం దిగుబడి



పంట కోత ప్రయోగం చేస్తున్న వ్యవసాయాధికారులు

రొంపిచెర్ల: మండలంలోని బోడిపాటివారిపల్లెలో రైతు వెంకటరామయ్య పొలంలో ఎకరా వరి పంటలో 35 బస్తాల దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. శనివారం వైఎస్సార్ పొలంబడిలో భాగంగా బోడిపాటివారిపల్లెలో మండల వ్యవసాయాధికారి సుధారాణి ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం చేశారు. ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పు విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేయగా 22.150 కిలోల దిగుబడి వచ్చింది. దీన్ని బట్టి ఎకరాకు 35 బస్తాల దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారి తెలిపారు. సమగ్ర యాజమాన్య పద్ధతిలో పంటలు సాగు చేయాలన్నారు. నాణ్యమైన విత్తనం ఎంపిక చేసుకుని, శుద్ధి తర్వాత నారు పోసిన 25 రోజులకే నాట్లు వేసుకోవాలని తెలిపారు. ఏఈవో ఖాదర్‌వల్లీ, వ్యవసాయ సహాయకులు వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

సంక్షేమానికి అండగా నిలుద్దాం



చౌడేపల్లె : తెల్లనీళ్లపల్లెలో నాయకుల ప్రచారం

చౌడేపల్లె: పేదల సంక్షేమంతోపాటు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం జగనన్నకు అండగా నిలుద్దామని ఎంపీపీ రామమూర్తి అన్నారు. శనివారం గడ్డంవారిపల్లె పంచాయతీ తెల్లనీళ్లపల్లెలో పార్టీనేతలు, సచివాలయ కన్వీనర్, గృహసారథులతో జననన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ నారాయణ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ భాగ్యవతి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, పంచాయతీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, నేతలు చిన్నరెడ్డి, పెద్దబ్బ, ఓబుల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హరిబాబు, లక్ష్మీనారాయణ, బాబూనాయుడు పాల్గొన్నారు.

బాబు మాటలను నమ్మే పరిస్థితి లేదు

- కుప్పానికి చంద్రబాబు చేసిందేమీ లేదు
- పులివెందుల తరహాలో అభివృద్ధి చేస్తాం
- గడప గడపకులో ఎమ్మెల్సీ భరత్



కుప్పం మసీదులో శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: కుప్పం ప్రజలు చంద్రబాబు మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరని, ఇచ్చిన మాట ప్రకారం పులివెందులకు దీటుగా కుప్పం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నబొగ్గుపల్లె, తంగేడుకుప్పం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 140 ఇళ్లకు వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా తదతర సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. భరత్ మాట్లాడుతూ 35 ఏళ్లుగా కుప్పం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబు యువతకు శాశ్వత ఉపాధి చూపలేక పోయారని విమర్శించారు. 14 ఏళ్ల సీఎంగా పని చేసి మైక్రోసాఫ్ట్‌ను దేశానికి తెచ్చానని చెప్పుకునే చంద్రబాబు, కుప్పానికి మీ హయాంలో ఎందుకు డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేయలేదని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. కుప్పం నియోజక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఏమి అడిగినా ఇస్తున్నారని, పులివెందులకు దీటుగా కుప్పంను అభివృద్ధి చేయడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. చంద్రబాబులా కలిబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన అనంతరమే ప్రజల వద్దకు వెళుతున్నామని తెలిపారు. కుప్పం ప్రజలు టీడీపీ మాయ మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జగనన్న పారదర్శక అభివృద్ధిపై మక్కువ చూపుతున్నారని చెప్పారు. ఇది వరకు కుప్పం మున్సిపాలిటీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీలను కైవసం చేసుకున్నామని, రాబోయే ఎన్నికల్లో కుప్పం శాసనసభ స్థానాన్ని కూడా గెలిచి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. చిన్నబొగ్గపల్లెలో రంజాన్ సందర్భంగా యువకుల ఆధ్వర్యంలో పావురాలను ఎగురవేసి శాంతిని ఆకాంక్షించారు. నాయకులు మురుగేష్, పుష్పవిశ్వనాథ్, ఆర్ముగం, సోషియల్ మీడియా కన్వీనర్ కుప్పస్వామి పాల్గొన్నారు.



చిన్నబొగ్గుపల్లెలో సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ భరత్

రంజాన్ ప్రార్థనల్లో..

కుప్పం: ముస్లింలకు ఎమ్మెల్సీ భరత్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం పట్టణంలోని పాతపేట, కొత్తపేట, మోడల్ కాలనీ మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈద్‌ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధీర్ పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే పథకాల లబ్ధి



రామసముద్రంలో సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

బైరెడ్డిపల్లె: గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటి ముంగిటకే పథకాల లబ్ధి అందుతోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు మండలంలోని రామసముద్రం, మునిపల్లె, సన్నిపల్లె గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కై గల్ గ్రామం నుంచి రామసముద్రం వరకు రహదారిని ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరగా, వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి తీసుకోని విప్లవాత్మకమైన, ప్రయోగాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల గుండెల్లో వైఎస్ జగనన్న చిరస్థాయిగా నిలిచిపోతున్నారని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వినూత్నంగా జగనన్న ప్రవేశపెట్టారన్నారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని పెద్దలు చెబుతారని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వర్షాలు లేక పోవడంతో వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని తాగు, సాగు నీటికి కొరత లేకుండా పోయిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, సర్పంచులు చంద్రమౌళి, దేవేంద్రరెడ్డి, రాజప్ప, వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు వినాయకం, రవీంద్రమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.